తెలుగు దినపత్రిక
ప్రభాత jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 62
పేజీలు : 5
వెల : 4
మల్కాజిగిరి
గురువారం, 14-09-2023


జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్‌లో
నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలనుకుంటున్నారా?
అన్ని తరహా వార్తలు.. కథనాలు...
ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలనుకుంటున్నారా?
మీ కలాలకు పదును పెట్టండి....
విలేకర్లు కావలెను
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com
9391 544 889 call me

# మరో 9 వందే భారత్ ట్రైన్లు



**జయభేరి, న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13**

దేశంలోనే అత్యంత వేగవంతమైన రైలుగా వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రత్యేక గుర్తింపును పొందింది. కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం వందేభారత్. కాగా, దేశంలో త్వరలో మరో 9 వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు అందుబాటులోకి రానున్నాయని భారతీయ రైల్వే తెలిపింది. వందేభారత్ రైళ్లు ప్రస్తుతం దేశవ్యాప్తంగా 25 రూట్లలో నడుస్తున్నాయి. అంతే కాకుండా మరో 9 రైళ్లను ప్రవేశ పెట్టాలని భారతీయ రైల్వే యోచిస్తోంది. త్వరలో పట్టాలెక్కనున్న ఈ కొత్త రైళ్లను చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో తయారు చేసినట్టుగా సమాచారం. ట్రాక్‌పైకి వచ్చే కొత్త రైళ్లలో ఎక్కువ భాగం ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లనున్న రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లకు వెళ్తాయి. ఇందుకోసం రైల్వే మంత్రిత్వ శాఖ రెండు రాష్ట్రాల్లోనూ భారీ కార్యక్రమాలను నిర్వహించే అవకాశాలు




# రాష్ట్రపతి పాలన పెడతారా..?

2 లో

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ఆలస్యం కావొచ్చని పార్లమెంట్ తో పాటు మే నెలలో జరిగినా ఆశ్చర్యం లేదని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయాల్లో కొత్త చర్చకు దారి తీశాయి. భారత ప్రజాస్వామ్యంలో ఇలా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఆలస్యం కావడం అనేదే లేదు. ప్రస్తుతం ఉన్న అసెంబ్లీ పదవి కాలం పూర్తయ్యే లోపు కొత్త ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకునేలా ఈసీ ఎన్నికలు నిర్వహిస్తుంది. ఎన్నికలు నిర్వహించలేని సందర్భమే లేదు. ఎన్నికలు నిర్వహించి తీరాలి. ఎందుకంటే అది రాజ్యాంగ నిబంధన కానీ ఈ సారి జమిలీ ఎన్నికల ఆలోచనలో ఉన్న కేంద్రం.. మొదటి సారి మినీ జమిలీకి ప్లాన్ చేస్తోందన్న వాదన వినిపిస్తోంది. ఈ కారణంగా ప్రత్యేకంగా రాజ్యాంగ సవరణ చేసి మరీ డిసెంబర్ లో జరగాల్సిన ఐదు రాష్ట్రాల ఎన్నికలను ఆలస్యం చేస్తారని అంటున్నారు. తెలంగాణ అసెంబ్లీ ప్రస్తుత పదవీ కాలం జనవరి రెండో వారానికి ముగిసిపోతుంది. అసలు ప్రజాప్రతినిధులే ఉండరు కాబట్టి.. ప్రభుత్వం అనే మాటే రాదు. ఆపద్ధర్మ సీఎం అనే మాట వినిపించే అవకాశం లేదు. అలాగని.. ప్రభుత్వాన్ని మరికొంత కాలం పొడిగించే చాన్స్ అసలు లేదు. ఐదేళ్ల పదవీ కాలానికి మాత్రమే ప్రజలు ఓట్లేశారు. ఇలాంటి పరిస్థితి వస్తే ఎక్కువగా అవకాశం ఉన్న చాయిస్.. రాష్ట్రపతి పాలన.

# చంద్రబాబు పై 3 కేసులు విచారణ వాయిదా



**జయభేరి, విజయవాడ, సెప్టెంబర్ 13**

స్కిల్ డవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు నాయుడు అరెస్టు ఏపీలో హీట్ పుట్టిస్తోంది. ఈ క్రమంలో సరైన సాక్ష్యాలు లేకుండానే బాబుకు జ్యుడిషియల్ రిమాండ్ విధించారంటూ పిటిషన్ వేశారు బాబు తరపు లాయర్లు. ఈ నెల 10న ఏసీబీ కోర్టు విధించిన జ్యుడిషియల్ రిమాండ్ ఉత్తర్వులు కొట్టివేయాలని క్వాష్ పిటిషన్ వేశారు. క్వాష్ పిటిషన్‌పై మిగతా 2 లో



# 3 వేలకు చేరువలో మొరాకో మృతుల సంఖ్య

**జయభేరి, మొరాకో సెప్టెంబర్ 12**

మొరాకో లోని అట్లాస్ పర్వతాల్లో 6.8 తీవ్రతతో సంభవించిన భారీ భూకంపం ఎంతటి విషాదాన్ని మిగిల్చిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. భూకంపం ధాటికి కుప్పకూలిన భవన శిథిలాలను తొలగిస్తున్న కొద్దీ కుప్పలుగా శవాలు బయటపడుతున్నాయి. ఈ శక్తివంతమైన భూకంపం ధాటికి మరణించిన వారి సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. తాజాగా మృతుల సంఖ్య 3,000 చేరువైంది.స్థానిక అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. మృతుల సంఖ్య 2,862కు చేరింది. ఇక ఈ విపత్తుకు 2,500 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. ప్రస్తుతం అక్కడ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. సుమారు 100 మంది మొరాకో రక్షణ బృందం సహాయక చర్యల్లో పాల్గొంటోంది.భూకంపం వచ్చి ఇప్పటికే 72 గంటలకు పైనే అయిపోయింది. దీంతో ప్రభావిత ప్రాంతాల్లో శిథిలాల కింద చిక్కుకున్న బాధితులు సజీవంగా బయటకు వస్తారన్న ఆశలు క్రమంగా మిగతా 4 లో

# బూమ్ క్రియేట్ చేస్తున్నారు.. పేమెంట్ మానేస్తున్నారు
# రియల్ ఎస్టేట్ లో కొత్త ట్రెండ్

2 లో



# కుటుంబానికి మద్దతు ఇవ్వని జూనియర్

**జయభేరి, విజయవాడ, సెప్టెంబర్ 13**

కొంచెం రచ్చ.. ఎక్కువ చర్చ. ఎన్టీఆర్ ఫ్యామిలీ సంబంధిత కార్యక్రమాలు జరిగినప్పుడు, మిగతా సభ్యులకు, జూనియర్ ఎన్టీఆర్‌కు మధ్య సంబంధాల ప్రస్తావన వచ్చిన ప్రతిసారి జరుగుతున్నది ఇదే. ఈ క్రమంలోనే.. తాజాగా చంద్రబాబు ఎపిసోడ్‌లో తారక్ ఎందుకు స్పందించలేదన్న ప్రశ్నలు, అనుమానాలు పొలిటికల్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతున్నాయి. ఒక విధంగా చెప్పాలంటే.. శనివారం నుంచి చంద్రబాబు కుటుంబం మొత్తం రోడ్డు మీదే ఉంది. నంద్యాలలో ఆయన్ని అరెస్ట్ చేసి విజయవాడ తరలించి, తర్వాత రాజమండ్రి జైలుకు పంపేదాకా తీవ్రమైన హైడ్రామా నడిచింది. ఈ టైంలోనే భువనేశ్వరి, లోకేష్, బ్రాహ్మిణికి సంఘీభావంగా ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు వెళ్ళారు. బాలకృష్ణ, రామకృష్ణతో పాటు మరికొంతమంది హైదరాబాద్ నుంచి స్పెషల్ ఫ్లైట్‌లో విజయవాడ వెళ్ళి బాసటగా నిలబడ్డారు. అయితే... ఇంత జరుగుతున్నా..

4 లో



4 లో



మట్టి గణపతి విగ్రహాలనే ప్రతిష్టిద్దాం!
పర్యావరణాన్ని కాపాడుదాం!!

ప్రభాత జయభేరి jayabheridaily.com

▶▶ మొదటిపేజీ తరువాయి



## మరో 9 వందే భారత్ ట్రైన్లు

కనిపిస్తున్నాయి. అలాగే రెండు రాష్ట్రాల్లోనూ పలు రైళ్లు ఒకేసారి ప్రారంభమయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు.అయితే, భారతీయ రైల్వేలు కొత్తగా ప్రారంభించనున్న 9 వందే భారత్ రైళ్లలో 5 రైళ్ల మార్గాలను విడుదల చేసింది. ఆ మార్గాలు ఇలా ఉన్నాయి.

రూట్ 1: ఇండోర్ - జైపూర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్
రూట్ 2: జైపూర్‌ఉదయ్‌పూర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్
రూట్ 3: పూరి - రూర్కెలా వందే భారత్ ఎక్స్‌ప్రెస్
రూట్ 4: పాట్నాహౌరా వందే భారత్ ఎక్స్‌ప్రెస్
రూట్ 5: జైపూర్‌చండీగఢ్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్

భారతీయ రైల్వేల అందించిన సమాచారం మేరకు..వీటిలో ఐదు మార్గాలు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ కోసం ఇప్పటికే కేటాయించబడ్డాయి. వీటితో పాటు, మూడు మార్గాలు దక్షిణ రైల్వేకు ఇవ్వబడ్డాయి. అయితే, కొత్త వందే భారత్ రైళ్లను ఏ రాష్ట్రానికి అందిస్తారో ఇంకా ఖరారు కాలేదు. అంతే కాకుండా చివరి వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను ఎక్కడికి ఎక్కించాలనేది ఇంకా నిర్ణయించలేదని సమాచారం.దక్షిణ రైల్వే అందుకున్న 3 రైళ్లలో ఒకటి మంగళూరుతిరువనంతపురం అని సమాచారం. ఈ మార్గంలో కొత్త రైలును ప్రవేశ పెట్టేందుకు ఇప్పటికే సన్నాహాలు ప్రారంభించారు. జీ 20 సమ్మిట్‌కు ముందు, G20 దేశాలకు చెందిన మీడియా ప్రతినిధుల బృందం గాంధీనగర్‌ముంబై వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణించి, ప్రయాణ అనుభవం పట్ల తమ ఆనందాన్ని వ్యక్తం చేసింది.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయుష్మాన్ భవ

**జయభేరి, మేడిపల్లి :**

బోడుప్పల్ నగర పాలక సంస్థ యందు గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయుష్మాన్ భవ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య మేళా కార్యక్రమం మేయర్ సామల బుచ్చి రెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు. రోజువారి పరీక్షలు, మందులు ఉచితంగా అందిస్తున్న ప్రభుత్వం సేవల్ని వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ రవి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## మేడిపల్లి సిఐ సైదులు ని కలిసిన బిఆర్ఎస్ నాయకులు

**జయభేరి, మేడిపల్లి :**

మేడిపల్లి పోలీస్ స్టేషన్ యందు ఇటీవల భాధ్యతలు చేపట్టిన సిఐ సైదులు ని మేయర్ సామల బుచ్చిరెడ్డి, బిఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్పొరేషన్ కు సంబంధించి శాంతి భద్రతల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాటేపల్లి రామచంద్ర రెడ్డి, కొత్త చక్రపాణి గౌడ్, జనరల్ సెక్రటరీ మీసాల కృష్ణ, యువనాయకులు పూలకండ్ల కీర్తన్ రెడ్డి, ఉప్పరి విజయ్, మైసగళ్ళ శ్రీకాంత్, శేఖర్, రాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్లపై చేత్త వేసిన వారికి రూ.5000/జరిమానా

**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎంతటి వారైనా రోడ్లపై చెత్త వేస్తే జరిమానా తప్పదని మున్సిపల్ కమిషనర్ ఇస్లావత్ నమ్య హెచ్చరించారు. తాజాగా బాలాజీ రెసిడెన్సీ లో నివాసం ఉంటున్న ఖాజా నసీరుద్దీన్ కు రోడ్డుపై చెత్త వేసినందుకు రూ.5000/ జరిమానా విధించారు. రోడ్లపై చెత్త వేయడం ద్వారా కలిగే అనర్థాల గురించి సూచిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు సామాజిక మధ్యమాలు, స్వచ్ఛ ఆటోలతో అనౌన్స్మెంట్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అయినప్పటికీ కొంతమంది బహిరంగ ప్రదేశాలు,రోడ్లు,ఖాళీ ప్రదేశాలు, నాలాలు, కాలువలు, మార్కెట్ ప్రదేశాలు తదితర ప్రాంతాలలో చెత్తను వేస్తున్నారని అందుకోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి రోడ్లపై చెత్త వేస్తున్న వారిని గుర్తించి వారికి అవగాహన కల్పించడంతో పాటు జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు.

# రాష్ట్రపతి పాలన పెడతారా..?



**జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 13**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ఆలస్యం కావొచ్చని పార్లమెంట్ తో పాటు మే నెలలో జరిగినా ఆశ్చర్యం లేదని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయాల్లో కొత్త చర్చకు దారి తీశాయి. భారత ప్రజాస్వామ్యంలో ఇలా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఆలస్యం కావడం అనేదే లేదు. ప్రస్తుతం ఉన్న అసెంబ్లీ పదవి కాలం పూర్తయ్యే లోపు కొత్త ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకునేలా ఈసీ ఎన్నికలు నిర్వహిస్తుంది. ఎన్నికలు నిర్వహించలేని సందర్భమే లేదు. ఎన్నికలు నిర్వహించి తీరాలి. ఎందుకంటే అది రాజ్యంగ నిబంధన కానీ ఈ సారి జమిలీ ఎన్నికల ఆలోచనలో ఉన్న కేంద్రం.. మొదటి సారి మినీ జమిలీకి ప్లాన్ చేస్తోందన్న వాదన వినిపిస్తోంది. ఈ కారణంగా ప్రత్యేకంగా రాజ్యాంగ సవరణ చేసి మరీ డిసెంబర్ లో జరగాల్సిన ఐదు రాష్ట్రాల ఎన్నికలను ఆలస్యం చేస్తారని అంటున్నారు. నిజంగా ఇలా చేస్తే తెలంగాణ రాజకీయాల్లో పరిస్థితి ఏమిటన్నది అప్పుడే చర్చనీయాంశంగా మారింది. మినీ జమిలీ ఎన్నికల కోసం రాజ్యాంగ సవరణ చేస్తే.. ఎన్నికలు మేలో జరుగుతాయి. తెలంగాణ అసెంబ్లీ ప్రస్తుత పదవీ కాలం జనవరి రెండో వారానికి ముగిసిపోతుంది. మరి ఎన్నికలు జరిగే మే వరకూ ఏ ప్రభుత్వం పాలన చేస్తున్నారు. అసలు ప్రజాప్రతినిధులే ఉండరు కాబట్టి.. ప్రభుత్వం అనే మాటే రాదు. ఆపద్ధర్మ సీఎం అనే మాట వినిపించే అవకాశం లేదు. అలాగని.. ప్రభుత్వాన్ని మరికొంత కాలం పొడిగించే చాన్స్ అసలు లేదు. రాజ్యాంగ సవరణలో ప్రభుత్వ పదవీ కాలాన్ని ఆరు నెలలు పొడిగిస్తూ ఏమైనా మార్పులు చేస్తే.. అప్పుడు అవకాశం ఉండొచ్చు. కానీ ప్రస్తుత రాజ్యాంగం ప్రకారం ఏర్పడిన ప్రభుత్వాన్ని కొత్తగా చేసే సవరణ ద్వారా పొడిగించడం ఎలా సాధ్యమన్న సందేహం ఎవరికైనా వస్తుంది. ఐదేళ్ల పదవీ కాలానికి మాత్రమే ప్రజలు ఓట్లేశారు. అంతకు మించి పదవిలో ఉండటానికి రాజ్యాంగం అంగీకరించదు. ఇలాంటి పరిస్థితి వస్తే ఎక్కువగా అవకాశం ఉన్న చాయిస్..రాష్ట్రపతి పాలన. సంక్షోభ పరిస్థితుల్లో రాష్ట్రాల్లో రాష్ట్రపతి పాలన విధిస్తూ వస్తున్నారు. ఇటీవలి కాలంలో ఇలాంటి ప్రయోగాలు చేయకపోయినా.. ఇప్పుడు జమిలీ ఎన్నికల కోసం ఐదు రాష్ట్రాల్లో ఏదో ఓ నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితి ఉంటుంది. అందుకే రాష్ట్రపతి పాలన విధించడం అనేది చాలా తేలికైన ఆప్షన్. అదే ప్రభుత్వాల అధికారాన్ని పొడిగిస్తే భవిష్యత్తో చాలా సమస్యలు వస్తాయి. అందుకే రాష్ట్రపతి పాలన విధించడం ద్వారా.. సమస్యను సులువుగా అధిగమించే అవకాశం ఉంది. ఇది బీజేపీకి కూడా కలిసి వస్తుంది. తెలంగాణ, చత్తీస్ ఘడ్, రాజస్థాన్లలో బీజేపీయేతర ప్రభుత్వాలు ఉన్నాయి. ఆయా రాష్ట్రాల్లో రాష్ట్రపతి పాలన విధిస్తే కేంద్ర పాలన వచ్చినట్లే. ఎన్నికలకు ఇది అడ్వాంటేజ్ అవుతుందన్న అంచనాలు ఉన్నాయి. ప్రభుత్వాల పదవీ కాలాన్ని పొడిగిస్తే.. బీఆర్ఎస్ జమిలీ ఎన్నికల విషయంలో ఇష్టం లేకపోయినా... అంగీకరించే అవకాశం ఉంది. కానీ..రాష్ట్రపతి పాలన విధిస్తామంటే మాత్రం తీవ్రంగా వ్యతిరేకించే అవకాశం ఉంది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా లేరు అన్న ఊహను బీఆర్ఎస్ వర్గాలు అంచనా వేయలేవు. అధికార పగ్గాలు కేసీఆర్ చేతుల్లో లేకుండా ఐదారు నెలలు కేంద్ర పాలన సాగిందంటే ఎన్నో రకాల రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటాయి. అలాంటి వాటికి ఆస్కారం ఇవ్వకూడదని బీఆర్ఎస్ భావిస్తుంది. అందుకే రాష్ట్రపతి పాలన తర్వాత ఎన్నికలంటే బీఆర్ఎ్అంగీకరించే అవకాశం ఉంది. అలాగే కాంగ్రెస్ కూడా వ్యతిరేకిస్తుంది.అయితే ఏ నిర్ణయం తీసుకోవాలన్నా బీజేపీకి అధికారం ఉంది. మెజార్టీ ఉంది. అందుకే తాను చేయాలనుకున్నది చేస్తుంది.

▶▶ మొదటిపేజీ తరువాయి

## చంద్రబాబు పై 3 కేసులు విచారణ వాయిదా

విచారణ ముగిసే వరకూ ఏసీబీ కోర్టులో విచారణ నిలిపివేయాలని చంద్రబాబు తరపు న్యాయవాదులు కోరారు. యాంటీ కరప్షన్ యాక్ట్ సెక్షన్ 13, ఐపీసీ 409లు చెల్లవని.. రాజకీయ ప్రతీకారంతోనే కేసు పెట్టారని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై ఏపీ హైకోర్టు బుధవారం విచారణ చేపట్టింది. ఇటు చంద్రబాబు.. అటు సీఐడీ తరుపున వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం.. చంద్రబాబు క్వాష్‌పిటిషన్‌పై విచారణ వాయిదా వేసింది. ఈ నెల 19కి వాయిదా వేస్తూ ఏపీ హైకోర్టు నిర్ణయం తీసుకుంది. అయితే, సీఐడీ కస్టడీకి ఇవ్వొద్దని చంద్రబాబు లాయర్లు కోరగా..సోమవారం వరకు కస్టడీకి ఇవ్వొద్దని ఏపీహైకోర్టు ఆదేశించింది.చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ సందర్భంగా.. చంద్రబాబుపై ఎఫ్ఐఆర్ కొట్టివేయాలని ఆయన తరపున లాయర్లు కోరారు. యాంటీ కరప్షన్ యాక్ట్ సెక్షన్ 13 ఐపీసీ 409 చెల్లవని, సాక్ష్యాలు లేకున్నా రాజకీయ ప్రతీకారంతోనే కేసు పెట్టారని పిటిషన్‌లో చంద్రబాబు లాయర్లు వివరించారు. అయితే, ఆధారాలతో రిపోర్టు ఇచ్చామని సీఐడీ తరపు లాయర్లు న్యాయస్థానానికి వాదనలు వినిపించారు. చంద్రబాబు క్వాష్ పిటిషన్ పై విచారణ సందర్భంగా.. సీఐడీ తరపున పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదనలు వినిపించారు. అయితే కేసు ప్రాథమిక దశలో ఉందని.. కౌంటర్ దాఖలుకు టైమ్ కావాలని ఏఏజీ సుధాకర్ రెడ్డి వివరణ ఇచ్చారు. కోర్టు నెం 4లో చంద్రబాబు కేసులో 17 ఏ పై పోటాపోటీ వాదనలు కొనసాగాయి. ఈ కేసులో పూర్తి వాదనలు వినాల్సి ఉందని.. కౌంటర్ పిటిషన్ దాఖలు చేయాలంటూ ధర్మాసనం పేర్కొంది.



### క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు ఏమందంటే?

చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై విచారణను ఉన్నత న్యాయస్థానం వచ్చే మంగళవారానికి వాయిదా వేసింది. ఇరువైపుల వాదనలు వినాల్సి ఉందని హైకోర్టు పేర్కొంది. కౌంటర్ దాఖలు చేయాలని సీఐడీకి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. చంద్రబాబు రిమాండ్ రాజ్యాంగ విరుద్ధమని, చంద్రబాబు అరెస్టుకు ముందు గవర్నర్ అనుమతి తీసుకోలేదని, రాజకీయ కక్షతోనే చంద్రబాబును అరెస్ట్ చేశారని చంద్రబాబు తరపు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు తరపు న్యాయవాది సిద్ధార్థ లూథ్రాను న్యాయమూర్తి ప్రశ్నించారు. గతంలో తాను పీపీగా పనిచేశానని, అభ్యంతరాలు ఉంటే చెప్పాలన్న జడ్జి.. అభ్యంతరాలు ఉంటే వేరే బెంచ్‌కు మారుస్తామని పేర్కొన్నారు. తమకు ఎలాంటి అభ్యంతరాలు లేవన్న చంద్రబాబు తరపు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. సోమవారం వరకు కస్టడీపై నిర్ణయం తీసుకోవద్దని ఏసీబీ కోర్టును హైకోర్టు ఆదేశించింది. అంటే అప్పటి వరకు కస్టడీ పిటిషన్‌పై విచారణ చేపట్టవద్దని ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఈ నెల 18న కస్టడీ పిటిషన్‌పై ఏసీబీ కోర్టు విచారణ చేపట్టనుంది.

### పోరాటమే శరణ్యం

అన్ని ప్రయత్నాలు చేసినా న్యాయం కనుచూపు మేరలో కనిపించనప్పుడు కత్తి పట్టడం సరైన చర్య అవుతుందంటూ ఆసక్తికర ట్వీట్ చేశారు ప్రముఖ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా. పోరాటం చేయడం కూడా సరైన చర్యే అవుతుందని ఈ ట్వీట్‌లో కోట్ చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో చంద్రబాబు తరపున కోర్టులో వాదనలు వినిపిస్తున్న లూథ్రా, ఈ సమయంలో ఇలాంటి ట్వీట్ చేయడం ఆసక్తికరంగా మారింది. పంజాబీల గురువు గురు గోబింద్ సింగ్ అప్పటి మొఘుల్ చక్రవర్తి ఔరంగజేబ్‌ను ఉద్దేశించి రాసిన జఫర్‌నామాలో ఈ మాటలున్నాయి. దీనికి సంబంధించి ఉర్దూలో గురుగోబింద్ సింగ్ మాటల ఫొటోను ట్యాగ్ చేశారు.క్వాష్ పిటిషన్ పై విచారణ సందర్భంగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు న్యాయమూర్తి శ్రీనివాసరెడ్డి. విచారణ చేపట్టే ముందు ఇరువర్గాల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. నేను గతంలో స్టేట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేసాను.. మీకు అభ్యంతరం ఉంటే నాట్ బిఫోర్ మీ అని ఇస్తానన్నారు. అయితే ఇరు పార్టీల న్యాయవాదుల అంగీకారం తెలపడంతో కేసు విచారణ చేపట్టారు. సరైన సాక్ష్యాలు లేకుండానే జ్యుడిషియల్ రిమాండ్ విధించారంటూ పిటిషన్ వేశారు చంద్రబాబు తరపు లాయర్లు. ఈ నెల 10న ఏసీబీ కోర్టు విధించిన జ్యుడిషియల్ రిమాండ్ ఉత్తర్వులు కొట్టివేయాలంటూ క్వాష్ పిటిషన్ వేశారు.హైకోర్టులో చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై కౌంటర్ దాఖలుకు గడువు కావాలని ఏఏజీ సుధాకర్‌రెడ్డి కోరారు. సోమవారం విచారణ జరపాలని న్యాయవాదులు కోరారు.

అయితే సోమవారం వినాయకచవితి సెలవు కావడంతో మంగళవారం వాదనలు వింటామన్నారు న్యాయమూర్తి శ్రీనివాసరెడ్డి. మరోవైపు అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్ కూడా మంగళవారానికి వాయిదా పడింది. ఈ కేసులో చంద్రబాబు A1గా ఉన్నారు. ఈ కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ హైకోర్ట్‌లో అప్పీల్ చేశారు చంద్రబాబు.రాజమండ్రి జైలులో చంద్రబాబు భద్రతపై స్పెషల్ ఫోకస్ పెట్టారు డీఐజీ రవికిరణ్. స్నేహ బ్లాక్‌తో పాటు పరిసరాలను పరిశీలించారు. సెంట్రల్ జైలులో సెక్యూరిటీ సహా పలు అంశాలపై తనిఖీలు చేశారు. ఇప్పటికే జైలులో చంద్రబాబుకు 4+1 భద్రత కల్పించారు. చంద్రబాబు భద్రతపై ప్రభుత్వ బాధ్యత అని ఏఏజీ పొన్నవోలు ఇప్పటికే ప్రకటించారు. మరోవైపు బాబు అరెస్ట్, రిమాండ్‌కు నిరసనగా టీడీపీ శ్రేణులు నిరసన కొనసాగిస్తున్నారు. విజయనగరం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద రిలే నిరాహార దీక్షకు దిగిన టిడిపి కార్యకర్తలను అడ్డుకునేందుకు యత్నించారు పోలీసులు. దీంతో పోలీసులకు, టిడిపి కార్యకర్తలకు మధ్య తోపులాట జరిగింది. బలవంతంగా దీక్షలను అడ్డుకుంటున్నారని ధ్వజమెత్తారు నేతలు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ గుంటూరు జిల్లా రేపల్లె బూరగలమ్మ వారి దేవస్థానములో ప్రత్యేక పూజలు నిర్వహించి 101 కొబ్బరికాయలు కొట్టారు టీడీపీ నేతలు. ఆ తర్వాత ర్యాలీ చేశారు

## బూమ్ క్రియేట్ చేస్తున్నారు.. పేమెంట్ మానేస్తున్నారు
# రియల్ ఎస్టేట్ లో కొత్త ట్రెండ్

**జయభేరి, నిజామాబాద్, సెప్టెంబర్ 13**



అంతన్నారు ఇంతన్నారు.. అన్న చందంగా మారింది హైదరాబాద్‌లో మోకిలా భూముల వేలం ప్రక్రియ. గజానికి లక్షకు పైగా కుమ్మరించి వేలం పాడుకున్నవాళ్లు ఇప్పుడు పేమెంట్స్ దగ్గర చేతులెత్తేస్తున్నారు. తస్మాత్ జాగ్రత్త అంటూ హెచ్చరిక నోటీసులు జారీ చేసింది హెచ్ఎండీఏ. భాగ్యనగరం శివార్లలోని మోకిలా భూముల వేలానికి సంబంధించి కొత్త కోణం వెలుగులోకి వచ్చింది. హెచ్ఎండీఏ నిర్వహించిన ఈ భూముల వేలం సమయంలో ఆవేశపడ్డ బిడ్డర్లు.. ఆ తర్వాత వెనకడుగు వేస్తున్నట్లు తేలింది. గత నెలలో మోకిలా లేఔట్ ఫేస్1లో 50 ప్లాట్లకు వేలం నిర్వహిస్తే బ్రహ్మాండమైన స్పందన వచ్చింది.రికార్డు స్థాయిలో అత్యధికంగా గజం లక్షా ఐదు వేలకు అమ్ముడు బోయింది. సగటున గజం 80వేల రూపాయలు పైచిలుకు పాడుకున్నారు బిడ్డర్లు. కానీ.. తొలి ఇన్‌స్టాల్‌మెంట్‌గా చెల్లించాల్సిన 25 శాతం మొత్తాన్ని ఇంతవరకూ కట్టలేదంటూ పదిమంది H1 బిడ్డర్లకు నోటీసులు ఇచ్చింది హెచ్ఎండీఏ.డబ్బు కట్టని వాళ్ల ప్లాట్ రద్దు చేయడమే కాదు.. ఇకముందు ఏ భూముల వేలంలోనూ పాల్గొనే అవకాశం లేకుండా బ్లాక్ లిస్టులో పెడుతున్నామని హెచ్చరించింది హెచ్ఎండీఏ. మోకిలా ఫేస్2లో ప్లాట్లను వేలం పాడినవారు కూడా సరైన సమయంలో తొలి విడతగా 25 శాతం డిపాజిట్ సొమ్ము చెల్లించకపోతే.. వాళ్లకూ ఇదే పరిస్థితి తప్పదని ప్రెస్‌నోట్ విడుదల చేసింది.మొత్తమ్మీద.. మోకిలా లేఔట్‌లో భూముల వేలం అనేది ఒక ప్రహసనంగా ముగిసిందంటూ రియలెస్టేట్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.ఇక మోకిలా ఫేజ్2 వేలంలోనూ భూముల ధరలు ఏ మాత్రం తగ్గడం లేదు. రెండో దశలోలో ఐదు రోజులపాటు 300 ప్లాట్లను రోజుకు 60 చొప్పున వేలం వేశారు. గజానికి 50వేల రూపాయల పైన రేటు పలికిందంటే నగరానికి 25 కిలోమీటర్ల దూరంలో సైతం భూముల ధర ఏ రేంజ్‌లో ఉందో అర్థం చేసుకోవచ్చు. మొదటి రోజు అత్యధికంగా చదరపు గజం లక్ష పలికితే ఆ తర్వాత రోజుల్లో దానికి చేరువలో వచ్చి చేరాయి. రోజుకు 60 ప్లాట్లు అమ్మితే 100 కోట్లపైనే ఆదాయం వచ్చి చేరింది. నాలుగు రోజులకు 492 కోట్ల రూపాయల ఆదాయం రాగా.. ఐదో రోజు కూడా 60 ప్లాట్లకు 100 కోట్లు దాటనుంది. మొత్తం 300 ప్లాట్లకు 600 కోట్ల రూపాయల భారీ ఆదాయం సర్కారు ఖజానాకు చేరనుంది. చదరపు గజానికి 25వేల రూపాయల అప్‌సెట్ ప్రైస్ నిర్ణయించగా... సరాసరిన ఈ 300 ప్లాట్లకు రెండు రెట్లు ఎక్కువ రేటు పలికిందనే చెప్పాలి. ఎక్కడ ప్రభుత్వం వేలం వేసినా బిడ్డర్లు పోటీపడి వేలంపాటలో పాల్గొంటున్నారు.నగర శివార్లలోని భూములను డెవలప్ చేసి HMDA ప్లాట్లను వేలం వేస్తోంది. ఓఆర్ఆర్‌కు సమీపంలో ఉండడడ, ఎయిర్‌పోర్ట్‌తో కనెక్టివిటీ ఉండడం సర్కారే సకల సౌకర్యాలు కల్పిస్తుండడంతో ఎలాంటి చిక్కులు ఉండవని కొనేవాళ్లు భావిస్తున్నారు. సర్కారు క్లియర్ టైటిల్ తో భూములను అమ్ముతుండడంతో వివాదాలు లేని ప్లాట్లను సొంతం చేసుకునేందుకు ఔత్సాహికులు ఉత్సాహంతో ముందుకు వస్తున్నారు.

# గణేష్ మండప నిర్వహకులతో అవగాహన.. సన్నాహక సమావేశం

**జయభేరి, మేడిపల్లి :**




రాచకొండ కమిషనరేట్, మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండప నిర్వహకులు, కాలనీవాసులతో అవగాహనా, సన్నాహక సమావేశం బండి గార్డెన్ పీర్జాదిగూడ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్కాజ్గిరి అడిషనల్ డీసీపీ వెంకటరమణ మాట్లాడుతూ...చతుర్థి పండుగను భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో ఎలాంటి గొడవలు, ఆటంకాలు లేకుండా జరుపుకోవాలని, రాత్రి సమయంలో మండపం నిర్వాహకులు మండపం వద్దనే పడుకోవాలని, డీజేలు ఎక్కువ సౌండ్ లో మోతాదులో పెట్టకూడదని, నిమజ్జనం సమయంలో పెద్ద పెద్ద వెహికిల్స్, కంటైనర్స్ పెట్టరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మల్కాజ్గిరి ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ...వర్షాలు పడుతున్న నేపథ్యంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అనుమతి కొరకు అప్లికేషన్ ఆన్లైన్ లో సబ్మిట్ చేసి సమాచారం లోకల్ పోలీస్ వారికి ఇవ్వాలని, వివాదాలు ఉన్న ప్రజలకు ఇబ్బంది కలిగించే స్థలాలలో ఎలాంటి విగ్రహాలు పెట్టరాదని, బలవంతపు చందాలు వసూలు చేయరాదని, నిమజ్జనం సమయంలో చెరువుల దగ్గర, లేక్స్ దగ్గర నదుల దగ్గర తగిన జాగ్రత్తలు తీసుకుంటూ నిమజ్జనం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ...మున్సిపల్ పరంగా ఎలాంటి సహాయ సహకారాలు ఉన్న పోలీసు వారికి అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో SHO మేడిపల్లి సైదులు, ఘట్కేసర్ ట్రాఫిక్ SHO కృష్ణంరాజు, మున్సిపల్ డిప్యూటీ ఇంజనీర్స్, ఉప్పల్ డిపో మేనేజర్ శ్రీనివాస్, చెంగిచెర్ల డిపో ట్రాఫిక్ సూపర్వైజర్ బిక్షపతి, పోలీస్ స్టేషన్ సెక్టర్ సబ్ ఇన్స్పెక్టర్స్, సిబ్బంది, మండపాల ఆర్గనైజర్స్ దాదాపు 250 మంది పాల్గొన్నారు.



# పార్టీ సూచించిన అభ్యర్థి ని భారీ మెజారిటీతో గెలిపిస్తాం

**జయభేరి, కాప్రా :**

సైనిక్ పూరి లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సమావేశం ఐనా కార్పొరేటర్లు, డివిజన్ ప్రెసిడెంట్స్, మాజీ కార్పొరేటర్లు. భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రకటించిన ఉప్పల్ నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపుకు కృషి చేస్తాం అని ఉప్పల్ నియోజకవర్గ పరిధి లోని కార్పొరేటర్లు, డివిజన్ ప్రెసిడెంట్స్ మాజీ కార్పొరేటర్లు అన్నారు. నియోజకవర్గ ప్రజలు, ఉద్యమకారులు సీనియర్ కార్యకర్తల అభిప్రాయం మేరకు తమ పూర్తి మద్దతు బండారి లక్ష్మారెడ్డి కే అని వారు ప్రకటించారు. గ్రూప్ రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి కృషి చేస్తాం అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,మాజీ MBC ఛైర్మెన్ తాడూరి శ్రీనివాస్, కార్పొరేటర్ల స్వర్ణ రాజ్, ప్రభుదాస్, దేవేందర్ రెడ్డి, శాంతి సాయి జేన్ శేకర్, బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్లు కొత్త రామరావు, శ్రీనివాస్ రెడ్డి, గోల్లూరి అంజయ్య, గోపు సరస్వతి సదానంద్,





గంధం జోష్ణ నాగేశ్వర్ రావు, మేకల హనుమంతు రెడ్డి, పోగుల దయాకర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సాయి జేన్ శేకర్, గంధం నాగేశ్వర్ రావు, గోపు సదానంద్, డివిజన్ ప్రెసిడెంట్స్ కాసం మహిపాల్ రెడ్డి,ముత్యం రెడ్డి, పల్లె నర్సింహా రావు, Dr BV చారి, ముస్తాక్, మైనార్టీ సెల్ ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షుడు బద్రుద్దిన్, మాజీ కౌన్సిలర్ గోనె అర్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మార్నింగ్ వాక్ లో పాల్గొన్న బండారి

**జయభేరి, కాప్రా :**

ఉదయం ECIL మైదానంలో అడివి రెడ్డి, బలరాం గౌడ్, బోదస్ లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో సరదాగా అందరితో కలిసి మార్నింగ్ వాక్ చేశారు. సీనియర్ సిటీజన్స్, వాకర్లతో కాసేపు ముచ్చటించారు, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. క్రికెట్ ఆడి అందరినీ అబ్బురపరిచారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామరావు, డివిజన్ ప్రెసిడెంట్ కాసం మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





**శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం మల్లాపూర్ లో భక్తాంజనేయ స్వామి వారికి జరిగిన లక్ష తమలపాకుల పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ BRS పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆ స్వామివారి కృపకు భక్తులందరూ పాత్రులు కాగలరని, ఆంజనేయ స్వామి ఆశీస్సులు మనందరి మీద ఉండాలని ఆయన మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.**

**- జయభేరి, కాప్రా**



## కోలాటం వారికి ఆర్థిక సహాయం అందజేసిన బిఎల్ఆర్

**జయభేరి, కాప్రా :**

AS రావు నగర్ డివిజన్ కి చెందిన శ్రీ రాజ రాజేశ్వరి కోలాటం మహిళలకి సైనిక్ పూరి లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కోలాటం కి సంబందించిన సమాగ్రి కోసం 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మాకు ఆర్థిక సహాయం అందజేసిన ఉప్పల్ నియోజవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు మల్క రమాదేవి, సుభాషిని, సరిత, ధనలక్ష్మి, శోభారాణి, స్వరూప దేవి, లక్ష్మీప్రసన్న, తులసి, లక్ష్మి, పద్మ, ఉమాదేవి, పుష్ప, శ్రీలత తగితరులు పాల్గొన్నారు.



# పోగులు అల్లె నేత కార్మికుల శ్రమ జీవనమే సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ

**జయభేరి, సిరిసిల్ల :**



చేనేత రంగానికి సరికొత్త బలాన్ని చేకూర్చాలని, మన జీవితాల్లో చేనేత ఉత్పత్తులు ఉపయోగించాలని మనం కంకణబద్ధులవుదాం. విభిన్నమైన మన చేనేత రంగం లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తుంది. మన మద్దతు వీరికి ప్రోత్సాహం కల్పిస్తుంది. అంతేకాదు చేనేత పర్యావరణానికి అనుకూలమైనది. "ఒకప్పుడు సిరిసిల్ల నేతన్నకు వారానికి 1,000 రూపాయలు కూడా రాకపోయేవి, కానీ ఇప్పుడు మాత్రం ప్రతీ నేతన్న నెలకు రూ.20,000కు పైగా సంపాదిస్తున్నారు." ఇప్పటికీ నేతన్నల బతుకులు ఎక్కడవేసిన గొంగళి అక్కడే లాగా ఉంది.చేనేత అంటే కొద్దిమంది వ్యాపారస్తుల,బ్రోకర్ల మాయ కాదు.సగటు వృత్తిదారుల శ్రమా, నైపుణ్యం. చిరుగు పాతలతో బరువు బ్రతుకులతో సతమతమయ్యే నిరుపేద నేత కళాకారుల ప్రతిభ. ప్రభుత్వాల చేనేత విధానం పెద్ద ఫార్సు.వంచన. వారి హక్కులకోసం నడుం గట్టటమే అసలైన చేనేత దినోత్సవంగా భావిద్దాం. సిరిసిల్లను పూర్వం 'సిరిశాల' అని పిలిచేవారు. సిరి అంటే సంపద, శాల అంటే ఇల్లు లేదనే ప్రదేశం. వాడుకలో ఐతే పద్మశాలీలు(70% శాతానికి పైగా ఇక్కడ ఉండేవారు) ఎక్కువగా సంపాదిస్తుండడం వల్ల శాల అంటే పద్మశాలి చేనేతలు అని గర్వంగా చెప్పుకునేవారు. ఒకప్పుడు సిరి ఐతే కొన్ని దశాబ్దాల వరకు అది ఉరిసిల్లగా మారింది. అగ్గి పెట్టలో చీర పెట్టడం నిజంగా గొప్ప విషయం. ఎప్పటిలానే సిరిశాల అనే పేరుకు సార్థకతను సాధించింది. సిరిసిల్ల చేనేత వస్త్రాలకు ప్రతీతి. ఇక్కడి అభివృద్ధి కూడా ఏ ఫ్యాక్టరీ వల్లనో జరగలేదు, దాని ఆత్మకు తగ్గట్టుగానే అభివృద్ధి జరిగింది. ఇక్కడ కొందరు నేతన్నలు బతుకమ్మ చీరలు నేస్తే, మరికొందరు పంచెలు, ఇతర వస్త్రాలను నేస్తారు. నేత కార్మికులకు ఉపాధి కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తున్నది. నేత కార్మికులకు ఉపాధి కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తున్నది. నేత కార్మికుల ఆకలి చావులు, ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి నుంచి బయట పడి, వారు సంతోషకరమైన జీవితం గడిపేలా ప్రభుత్వం చేనేత రంగ సమగ్రాభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటుంది. మనుషులకు వస్త్రాన్ని రూపొందించి నాగరికతను నేర్పిన చేనేతరంగం ఇప్పుడు దయనీయ స్థితిలో వుంది. చేనేత ఉత్పత్తులపై కేంద్రం జీఎస్టీ విధింపుతో నేత కార్మికులపై, ప్రజలపైనా భారం పడుతుంది. చేనేతలు వాడే ముడి సరుకులు, వస్త్రాలపై 5 నుంచి 12శాతం జీఎస్టీ విధింపు సరికాదని, రాష్ట్రంలో చేనేత కార్మికులకు ప్రత్యేక ప్రోత్సాహకాలిచ్చి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుంటే కేంద్రం మాత్రం వారి నడ్డి విరిచేలా జీఎస్టీ విధించడం అన్యాయమని కేంద్ర ప్రభుత్వం దీన్ని వెంటనే రద్దుచేయాలి. నేతన్నను మరిచిన గత ప్రభుత్వాల నిర్వాకం ,వారిని పట్టించుకోక ,వారికి భరోసా కల్పించలేక అధైర్యంతో నేతన్న ఉరికొయ్యకు వేలాడిందు.గత పాలకుల తప్పిదాలు పోరాడి తెచ్చుకున్న స్వరాష్ట్రంలో జరగకూడదనే ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పాన్ని విజయవంతంగా ఆచరణలో పెట్టి వారి జీవితాల్లో నూతన వెలుగులు నింపారు మంత్రి కేటీఆర్.

**- మహేశుని శ్రీకాంత్ నేత**

**M.A. B.ed Phd(OU)**

# ఉప్పల్ నియోజకవర్గానికి రూపురేఖలు మార్చిడానికి వస్తున్న నాయకుడు

**జయభేరి, ఉప్పల్ :**

నిబద్ధత కలిగిన నాయకుడే ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పాలన సాగిస్తాడు. నటించే వాడైతే అధికారాన్ని అడ్డం పెట్టుకొని అందినకాడికి దండుకుని రాజకీయాల్లో రంగులు మారుస్తారు. ప్రజల జీవితాన్ని మార్చేది ఒక్క సర్కారు పాలనే. మాటలతో కోటలు కట్టే ఎంతో మంది నాయకులు వస్తూ ఉంటారు పోతూ ఉంటారు... కానీ లక్ష్మారెడ్డి దానికి పూర్తిగా విరుద్ధం.. నిత్యం నియోజక వర్గంలో తిరుగుతూ ప్రజల బాగోగులు చూస్తూ ప్రజల వద్దకే పాలన అనే నినాదాన్ని నిజం చేసిన గొప్ప నాయకుడు తను. కానీ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పెట్టుకొని కంటి మీద కునుకు లేకుండా కష్టపడి మెరుగులు తీసుకొచ్చాడు. నియోజక వర్గంలో ఏ పని ఆగిపోయిన దగ్గరుండి



చూసుకుంటూ పని పూర్తి అయ్యేవరకు నిద్రపోడు. ఒక్కమాటలో చెప్పాలంటే నియోజకవర్గ ప్రజల గుండెచప్పుడు మా లక్ష్మారెడ్డి. జీవితంలో ఎన్నో ఒడుదుడుకులు ఎదుర్కొని నియ్యతిగా పనిచేసే వారు ఎప్పుడైనా ఎక్కడైనా ముందుంటారు... అనేదానికి నిదర్శనమే మన లక్ష్మారెడ్డి.

# సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

**జయభేరి, మూడుచింతలపల్లి :**

మూడు నెలల కోసారి ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే సర్వ సభ్య సమావేశం సాదాసీదాగా ముగించారు. మూడుచింతలపల్లిలోని మండల్ పరిషత్ కార్యాలయం లో బుధవారం ఎంపీపీ హారిక అధ్యక్షతన మండల సాధారణ సర్వ సభ్య సమావేశాన్ని నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు వివిధ శాఖల అధికారులతో మండలంలోని సమస్యల పై విన్నవించుకుంటే.. సమస్యలను పరిష్కరించే విధంగా సహకరించాలని అధికారులకు ఎంపీపీ సూచించారు. నారాయణపూర్ గ్రామ సర్పంచ్ మిషన్ భగీరథ అధికారులకు నీరు సరిగ్గా రావడం లేదని పలు పార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకున్న పాపాన పోవడం లేదని మిషన్ భగీరథ అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే మంత్రి మల్లారెడ్డి అద్రాస్ పల్లి గ్రామాన్ని దత్తత తీసుకుని తన సొంత నిధులతో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు అభివృద్ధి పనులు చేపడుతున్నారు. కానీ అద్రాస్ పల్లి గ్రామానికి టెండర్ రూపంలో రూ. 10 లక్షలు,



నామినేటెడ్ రూ. 5 లక్షలు మంజూరు అయ్యాయని గ్రామంలో గాంధీ విగ్రహం నుంచి దుర్గమ్మ గుడి వరకు ప్రారంభించిన రోడ్డు కు మంత్రి మల్లారెడ్డి కొడుకు మహేందర్. 10 లక్షలు, నామినేటెడ్ రూ. 5 లక్షలు మంజూరు అయ్యాయని గ్రామంలో గాంధీ విగ్రహం నుంచి దుర్గమ్మ గుడి వరకు ప్రారంభించిన రోడ్డు కు మంత్రి మల్లారెడ్డి కొడుకు మహేందర్ రెడ్డి ఏ హోదాలో ఎలా శంకుస్థాపన చేస్తారన్నారు. వార్డు సభ్యులకు ఎంపీటీసీకి సమాచారం ఇవ్వరా. ప్రోటోకాల్ అవసరం లేదా అని ప్రశ్నించారు. గ్రామ అభివృద్ధికి ఏ నిధులు మంజూరు అయ్యాయో కూడా తమకి తెలియని పరిస్థిని పీఆర్ఎ ఈ అధికారి స్ఫూర్తిని ఎంపీటీసీ గోనె హన్మంత్ రెడ్డి నిలదీశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుర్ రెడ్డి, వైస్ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో వత్సలాదేవి, ఎం పీవో సునిత, తహసీల్దార్ వాణిరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు, పంచాయితీ కార్యదర్శులు, వివిధశాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## అధికార పార్టీ కక్ష .. భావదేవుడే రక్ష

**జయభేరి, బాపట్ల :**

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా నరేంద్ర వర్మ ఆధ్వర్యం లో బాపట్ల పట్టణం నందు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నిరసన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి నిండైన ఆరోగ్యం తో వర్ధిల్లాలని కోరుకుంటూ బాపట్ల శ్రీ క్షిర భావనారాయణ స్వామి దేవాలయం నందు 101 కొబ్బరి కాయలు కొట్టి స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు మొదుగుల శంకర్ రెడ్డి, కలకోట కిషోర్ రెడ్డి, మహిళా నాయకులు బొద్దుకూరి విజయ, శ్రీదేవి, రుక్మిణీ, రమాదేవి, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నిజాంపేటలో కుప్పకూలిన రెండంతస్తులు ఉలిక్కిపడిన స్థానికులు

**జయభేరి, హైదరాబాద్:**

నిర్మాణంలో ఉన్న ఓ భవనంలో రెండు అంతస్తులు ఒక్కసారిగా కుప్ప కూలాయి. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎన్ఆర్ఐ కాలనీలో ఈ ఘటన జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు కార్మికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. నిర్మాణంలో సరైన నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ తెలిపింది. ఒకటో స్లాబ్ క్యూరింగ్ సరిగా చేయకపోవడం, వెంటనే రెండో స్లాబ్ వేయడం, రెండో స్లాబ్ కూడా బరువు తాళలేక కుప్పకూలిందని పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు తెలిపారు.



## పూర్తి మద్దతు ప్రకటించిన డివిజన్ ప్రెసిడెంట్స్

**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కి పూర్తి మద్దతు ఉంటుందని అని BLR గెలుపుకు కృషి చేస్తాం అని ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్ల అధ్యక్షులు ప్రకటించారు. సైనిక్ పూరి లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, MBC మాజీ చైర్మెన్ తాడూరి శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పల్లె నర్సింగ్ రావు,ముస్త్యక్, BV చారి, ముత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల ప్రచార రథం ప్రారంభం

**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గారి ఎన్నికల ప్రచార రథాన్ని సైనిక్ పూరి లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ ప్రెసిడెంట్స్ ఆధ్వర్యంలో కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు.



**కమలానగర్ శ్రీ సహస్ర లింగేశ్వర స్వామి ఆలయంలో ఉప్పల్ నియోజకవర్గ BRS పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మారెడ్డి ని వేదమంత్రాలతో దీవించి సన్మానించారు.**

**- జయభేరి, కాప్రా**

ప్రభాత జయభేరి jayabheridaily.com

▶▶ మొదటిపేజీ తరువాయి

## 3 వేలకు చేరువలో మొరాకో మృతుల సంఖ్య

సన్నగిల్లుతున్నాయి. భూకంపం కేంద్ర ప్రాంతమైన అట్లాస్ పర్వత ప్రాంతంలోని మారుమూల గ్రామాల్లో పరిస్థితి దయనీయంగా ఉంది. ఎక్కడ చూసినా గుట్టలు గుట్టలుగా శవాలే కనిపిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడటంతో రవాణా వ్యవస్థ పూర్తిగా దెబ్బతినింది. దీంతో సహాయక బృందాలు అక్కడికి చేరుకోలేని పరిస్థితి. ఈ నేపథ్యంలోనే ఆయా ప్రాంతాల్లో శిథిలాల వెలికితీత ఇప్పటి వరకూ చేపట్టనేలేదు. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.శుక్రవారం అర్ధరాత్రి సమయంలో మొరాకోలోని పర్యాటక ప్రాంతమైన మర్రకేష్ కు 70 కిలోమీటర్ల దూరంలోని అట్లాస్ పర్వత ప్రాంతంలో భారీ భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత కొద్ది సేపటికి 4.9 తీవ్రతతో 19 నిమిషాలపాటు పలు ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. మర్రకేష్‌కు 71 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉందని యూఎస్ జియోలాజికల్ సర్వే (USGS) వెల్లడించింది. భూ అంతర్భాగంలో 18.5 కిలోమీటర్ల లోతులో కదలికలు సంభవించాయని తెలిపింది. ఆల్ హౌజ్, మర్రకేష్, క్వార్జాజేట్, అజిలాల్ సహా పలు ప్రావిన్సుల్లో భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించినట్లు వెల్లడించింది. 120 ఏళ్లలో ఇంత భారీగా ప్రకంపనలు రావడం ఇదే మొదటిసారి అని స్థానిక అధికారులు తెలిపారు.

## కుటుంబానికి మద్దుతు ఇవ్వని జూనియర్

జూనియర్ ఎన్టీఆర్ రియాక్షన్ ఎందుకు లేదన్న ప్రశ్నకు సమాధానాలు వెదుకుతున్నారు పొలిటికల్ పండిట్స్.ఎంత.. దేవర సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నా.. మామ అరెస్ట్‌పై ఒక చిన్న స్టేట్‌మెంట్ ఇచ్చే తీరిక కూడా లేకపోయిందా అంటున్నాయి టీడీపీ వర్గాలు. పైగా ప్రస్తుతం సినిమా షూటింగ్ కూడా హైదరాబాద్‌లోనే జరుగుతోంది. నేరుగా వెళ్ళ గలిగేంత దూరంలో ఉన్నా.. వెళ్ళకపోగా.. కనీసం ఒక్క స్టేట్‌మెంట్ కూడా ఇవ్వలేకపోయారా అని ప్రశ్నిస్తోంది పార్టీ కేడర్. అంటే.. ఆ ఫ్యామిలీ నుంచి మానసికంగా తారక్ దూరమైనట్టేనా? లేక అనవసరమైన రాజకీయ వివాదాలు ఎందుకనుకుంటున్నారా అన్న సందేహాలు వస్తున్నాయట కేడర్‌కు. గతంలో చాలా సందర్భాల్లో తారక్ తీరు ఇలాగే ఉంది. ఇటీవల ఢిల్లీలో యుగపురుషుడి స్మారకంగా ఎన్టీఆర్ బొమ్మతో 100 రూపాయల నాణేన్ని విడుదల చేసింది కేంద్ర ప్రభుత్వం. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఈ నాణెం విడుదలైంది. పెద్ద ఎన్టీఆర్ కుటుంబ సభ్యులంతా అందులో పాల్గొన్నారు. కొడుకులు, కుమార్తెలు, అల్లుళ్లు.. మనవళ్లు ఇలా అంతా హాజరయ్యారు. కానీ.. తాతే నా ప్రాణం అని చెప్పుకునే మనవడు జూనియర్ ఎన్టీఆర్ మాత్రం వెళ్ళలేదు. నందమూరి కుటుంబం నుంచి చాలా మంది మంది హీరోలుగా వచ్చినా.. పెద్ద ఎన్టీఆర్ సినీ వారసత్వాన్ని మాత్రం బాలకృష్ణ తర్వాత అందుకున్నది జూనియర్ ఎన్టీఆర్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. మరి అలాంటి వ్యక్తి ఇంత అతి ముఖ్యమైన కార్యక్రమానికి ఎందుకు వెళ్ళలేదన్నది నాడు అభిమానుల్ని, ఇటు రాజకీయ వర్గాలను వేధించిన ప్రశ్న.తర్వాత కూడా తారక్ నుంచి ఈ విషయంలో ఎలాంటి స్పందన లేదు. కనీసం ఒక్క స్టేట్‌మెంట్ కూడా బయటికి రాలేదు. ఎన్టీఆర్ మిగతా కుటుంబ సభ్యులకు జూనియర్ దూరంగా ఉంటున్నారా..? లేక చంద్రబాబు హాజరవుతున్న కార్యక్రమానికి వెళ్ళడం ఇష్టం లేదా? అన్న ప్రశ్నలు అప్పుడు కూడా వచ్చాయి. ముఖ్యంగా చంద్రబాబుతో కలిసి డయాస్ పంచుకోవడం కానీ.. ఓ కార్యక్రమంలో పాల్గొనడం కానీ జూనియర్ ఎన్టీయార్‌కు ఇష్టం లేదనే వాదన అప్పట్లో బలంగా వినిపించింది. ఇక అంతకు ముందు విజయవాడలో సూపర్ స్టార్ రజినీ కాంత్ ముఖ్య అతిథిగా హాజరైన ఎన్టీఆర్ శతజయంతి వేడుకలకు జూనియర్‌కు ఆహ్వానం లేదు. తర్వాత హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమానికి పిలిచినా.. ఆయన వెళ్ళలేదు. కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరైన ఆ ప్రోగ్రామ్‌కి.. నాడు తన బర్త్ డే వేడుకల పేరుతో తారక్ డుమ్మా కొట్టడంపై గట్టిగానే విమర్శలు వచ్చాయిప్రతి సారి ఇలా ఎందుకు జరుగుతోంది? కుటుంబ కార్యక్రమాల్లో సైతం తారక్ అంటీ ముట్టనట్టుగా ఎందుకు ఉంటున్నారంటే.. సమాధానం మాత్రం సూటిగా రావడం లేదంటున్నారు పరిశీలకులు. అటు ఏపీ రాజకీయ వర్గాల్లో జరుగుతున్న మరో చర్చ ప్రకారం చూసుకుంటే.. రాజకీయంగా చంద్రబాబుకు, టీడీపీకి ఉపయోగపడే ఏ కార్యక్రమానికైనా వెళ్లకూడదని జూనియర్ ఎన్టీఆర్ డిసైడైనట్టు సమాచారం. 2009 ఎన్నికల తర్వాత టీడీపీకి, పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు తారక్. అదే సందర్భంలో చంద్రబాబుతో కలిసి డయాస్ షేర్ చేసుకున్న సందర్భాలు కూడా చాలా తక్కువే. ఇక హరికృష్ణ చనిపోయిన తర్వాత పార్టీకి జూనియర్‌తోపాటు, మామా అల్లుళ్ళకు మధ్య కూడా గ్యాప్ పెరిగిందే తప్ప ఏ మాత్రం తగ్గలేదని అంటున్నారు. రాజకీయంగా ఇబ్బంది ఉండదు అనుకున్న కార్యక్రమాలకు మాత్రం చంద్రబాబు వస్తున్నా ఎన్టీఆర్ కూడా హాజరవుతున్నట్టు తెలిసింది. ఆ మధ్య తన అక్క సుహాసిని ఇంట్లో జరిగిన పెళ్ళికి వెళ్ళారు జూనియర్. అదే కార్యక్రమానికి చంద్రబాబు ఫ్యామిలీ కూడా వెళ్ళింది. అయినా ఇద్దరి మధ్య మాటల్లేవని, వ్యవహారం మొత్తం అంటీ ముట్టనట్టుగానే ఉన్నట్టు చెప్పుకుంటున్నారు.అంతకు ముందు ఏపీ అసెంబ్లీలో భువనేశ్వరి పేరు ప్రస్తావించి వివాదాస్పద వ్యాఖ్యలు చేసినప్పుడు కూడా జూనియర్ స్పందనపై తీవ్ర స్థాయి విమర్శలు వెల్లువెత్తాయి. ఎక్కడా ఆమె గురించి మాట్లాడకుండా... జనరలైజ్ చేసి ఇచ్చిన నాటి స్టేట్‌మెంట్‌పై నందమూరి కుటుంబ అభిమానులు తీవ్రంగానే మండిపడ్డారు. అయితే... ఇదే సందర్భంలో మరో చర్చా జరుగుతోంది. ఇప్పుడు జూనియర్ పూర్తిగా సినిమాల మీదే ఫోకస్ పెట్టారు. రాజకీయాల గురించి పెద్దగా ఆలోచించడం లేదు. అందుకే రాజకీయంతో ముడిపడ్డ వ్యవహారాల్లో జాగ్రత్తగా ఉంటున్నారని అంటున్నారు. తన సినీ కెరీర్‌కు ఇబ్బంది కలుగుతుందని భావిస్తే.. అలాంటి వ్యవహారాలకు దూరంగా ఉంటున్నట్టు అంచనా వేస్తోంది ఓ వర్గం. అయితే.... ఎంత కెరీర్ పరంగా జాగ్రత్త తీసుకున్నా... కేంద్ర ప్రభుత్వం తాతకు గుర్తింపు ఇచ్చిన కార్యక్రమానికి వెళ్ళకపోవడం, ఇప్పుడు సొంత మేనత్త భర్త అరెస్ట్ అయితే... కనీస స్పందన లేకపోవడం ఎంత వరకు కరెక్ట్ అని ప్రశ్నించేవారు సైతం ఉన్నారు.



## వట్టే అనుచరులు బెదిరిస్తున్నారు

### 18 ఎఫ్.ఐ.ఆర్ లు ఉన్నా, ఎందుకు చర్యలు తీసుకోవట్లేదు

**జయభేరి, సూర్యాపేట :**

న్యాయం కోసం పోలీసు స్టేషన్ మెట్లెక్కిన తమను వట్టే జానయ్య తో పాటు ఆయన అనుచరులు బెదిరిస్తున్నారని, వారి తో మాకు ప్రాణ భయం ఉందని సూర్యాపేట జిల్లా అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు ను ఆశ్రయించారు డిసిఎంఎస్ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్ బాధితులు. ఇటీవల కాలం లో మా హక్కులను భంగం కలిగిస్తూ, రివాల్వర్ తో బెదిరించి భూములను ఆక్రమించుకున్నారనే నెపం తో జిల్లా లోని పలు స్టేషన్ లనలో బాధితులు పిర్యాదు చేసిన విషయం తెలిసిందే.2009 నుండి నేటి వరకు 18 ఎఫ్. ఐ. ఆర్ లు నమోదు అయ్యాయి. ఇక పిర్యాదు లు వంద క్రాస్ అయ్యాయి. అయితే పోలీసులు అరెస్ట్ చేయకుండా జానయ్య హైకోర్టు లో దాఖలు చేసిన పిటీషన్ ను డిస్మిస్ చేయడం తో ఆయన అనుచరులు కేసు లు విత్ డ్రా చేసుకోవాలని బెదిరిస్తున్నారని, వారి తో మాకు ప్రాణ భయం ఉన్న కారణాగా, జానయ్య తో పాటు ఆయన అనుచరులను వెంటనే తక్షణమే అరెస్ట్ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వంద మంది కి పైగా జానయ్య బాధితులు అడిషనల్ ఎస్పీ ని కలిసి మరోమారు పిర్యాదు చేశారు. స్పందించిన అడిషనల్ ఎస్పీ ఎస్పీ గారి ఆదేశాల మేరకు త్వరలోనే జానయ్య ఆయన అనుచరులు ఎక్కడ ఉన్నా పట్టుకుని , బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## మట్టి గణపతి విగ్రహాలనే ప్రతిష్ఠిద్దాం !

# పర్యావరణాన్ని కాపాడుదాం

### జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ చే హైదరాబాద్ జిందాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

**జయభేరి, హైదరాబాద్ :**

రాబోయే వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతి విగ్రహాలనే వాడాలని, పర్యావరణాన్ని కాపాడాలనే సందేశంతో హైదరాబాద్ జిందాబాద్ పోస్టర్ ప్రచార కార్యక్రమాన్ని చేపట్టింది. ఈరోజు జిహెచ్ఎంసి కమిషనర్ D. రోనాల్డ్ రోజ్ జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జిందాబాద్ ప్రధాన కార్యదర్శి కె. వీరయ్య మాట్లాడుతూ... హైదరాబాదు నగరాన్ని కాలుష్య రహిత నగరంగా మార్చాలని హైదరాబాద్ జిందాబాద్ ఆకాంక్షిస్తున్నదని, అందులో భాగంగా రాబోయే వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతి విగ్రహాలనే ప్రతిష్టించి, పర్యావరణ పరిరక్షణకు నగరవాసులంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ జిందాబాద్ ఆధ్వర్యంలో గత ఎనిమిది సంవత్సరాలుగా ఈ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నామని, ప్రతి సంవత్సరం హెచ్ఎండిఏ, జిహెచ్ఎంసి సహకారంతో వేలాది మట్టి గణపతి విగ్రహాలను ఉచిత పంపిణీ చేస్తున్నామని తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిందాబాద్ ఉపాధ్యక్షులు బీఎస్ సుదర్శన్, పి. శ్రీనివాసరావు సంయుక్త కార్యదర్శులు M.శ్రీనివాసరావు, మోహన్ నాయుడు లు పాల్గొన్నారు.

## కొత్త పార్లమెంట్ లో ఉద్యోగులకు డ్రెస్ కోడ్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13**



కొత్త పార్లమెంట్‌లో ఉద్యోగులకు కొత్త యూనిఫారాలు అందుతాయి. ఇప్పటి వరకు అందిన సమాచారం ప్రకారం పాత పార్లమెంట్ హౌస్ నుంచి కొత్త పార్లమెంట్ హౌస్‌కి సెప్టెంబర్ 19న గణేష్ చతుర్థి రోజున సరైన పూజతో ప్రవేశం జరుగుతుంది. సెప్టెంబరు 18న తొలి రోజున పాత పార్లమెంట్ హౌస్‌లోనే సభ జరగనుంది. పాత పార్లమెంట్ భవన నిర్మాణం నుంచి ఇప్పటి వరకు ఉన్న జ్ఞాపకాలను చర్చిస్తారు.తరువాత, పూజ తర్వాత, కొత్త పార్లమెంట్ భవనంలోకి ప్రవేశిస్తారు. ఉభయ సభల సంయుక్త సమావేశం కూడా నిర్వహించబడుతుంది. పార్లమెంటరీ హౌస్‌లోని ఉద్యోగుల కోసం కొత్త యూనిఫాంను రూపొందించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. దీనిని NIFT రూపొందించింది. దీని కింద సెక్రటేరియట్ ఉద్యోగుల క్లోజ్డ్ నెక్ సూట్‌ను మెజెంటా లేదా డార్క్ పింక్ నెహ్రూ జాకెట్‌గా మార్చనున్నారు.వారి చొక్కాలు కూడా ముదురు గులాబీ రంగులో ఉంటాయి. వాటిపై తామర పువ్వు ఉంటుంది. వారు ఖాకీ రంగు ప్యాంటు ధరిస్తారు. ఉభయ సభల మార్షల్స్ దుస్తులు కూడా మారుస్తురు. ఆయన మణిపురి తలపాగాను ధరించనున్నారు. దీంతో పాటు పార్లమెంట్ హౌస్‌లోని భద్రతా సిబ్బంది దుస్తులను కూడా మార్చనున్నారు. ఇప్పటి వరకు సఫారీ సూట్ ధరించారు. బదులుగా, వారికి సైనికుల వంటి మభ్యపెట్టే దుస్తులు ఇవ్వబడతాయి.పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏజెండా ఇప్పటికి ఖరారు కాలేదు. కాని అప్పుడే సమావేశాలపై వివాదం రాజుకుంది. పార్లమెంట్ సిబ్బందికి కొత్త డ్రెస్‌పై రాజకీయ రగడ మొదలయ్యింది. డ్రెస్‌పై కమలం గుర్తు ఉండడంపై కాంగ్రెస్ మండిపడింది.. కమలం జాతీయ పుష్పం.. అంతేకాదు బీజేపీ ఎన్నికల సింబల్ కూడా.. కేంద్రం తీరును ప్రశ్నించారు కాంగ్రెస్ ఎంపీ మాణిక్కం ఠాకూర్. జాతీయ పక్షి నెమలి , జాతీయ జంతువు పులి కాకుండా పార్లమెంట్ సిబ్బంది డ్రెస్‌పై కమలం గుర్తు ఎందుకు పెట్టారని ప్రశ్నించారు మాణిక్క ఠాకూర్. ఆర్ఎస్ఎస్ ఏజెండాను కేంద్రం అమలు చేస్తోందని విమర్శించారు.కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సెప్టెంబర్ 18 నుండి 22 వరకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలను పిలుస్తోంది. ఈ పార్లమెంట్ సమావేశాల్లో ప్రభుత్వం ఒకే దేశం, ఒకే ఎన్నికలు అనే బిల్లును తీసుకురానున్నట్లుగా సమాచారం. పార్లమెంట్ ప్రత్యేక సమావేశానికి పిలుపునిచ్చిన మోదీ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విరుచుకుపడ్డాయి. ఈ మేరకు సోనియా గాంధీ లేఖ రాశారు. ఎలాంటి చర్చ లేకుండా ప్రత్యేక సమావేశాన్ని ఎందుకు ప్రకటించారని ఆయన ప్రశ్నించారు. దీనిపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి స్పందిస్తూ.. సాధారణ ప్రక్రియ ప్రకారమే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు.మహిళా ఉద్యోగుల కోసం కొత్త డిజైన్ చీరలు సిద్ధం చేశారు. ఈనెల 18వ తేదీ నుంచి 22వ తేదీ వరకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు జరుగుతాయి. 19వ తేదీన గణేశ్ చవితి రోజున కొత్త పార్లమెంట్ భవనంలో సమావేశాలు జరుగుతాయి.

## మంత్రి వ్యాఖ్యలు దొంగే దొంగ దొంగ అన్నట్లుంది

### ఎన్నికలు రాగానే సెంటిమెంట్ గుర్తొస్తుంది.. బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్

**జయభేరి, ధర్మపురి :**

ఇచ్చిన హామీలపై మాట్లాడే ధైర్యం బీజేపీ కి లేదని తమ వైఫల్యాలను కప్పి పుచ్చుకోవడానికి బీజేపీ చిల్లర రాజకీయాలు చేస్తుందని తెలంగాణా ద్రోహులు ఒక్కటవుతున్నారని ఐటీ మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు దయ్యాలు వేదాలు వల్లించినట్లుందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గాజుల మల్లేశం విమర్శించారు. బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉద్యమ సమయంలో తెలంగాణాకు ద్రోహం చేసినవారందరిని అక్కున చేర్చుకొని సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి, మల్లారెడ్డి లాంటి వారికి మంత్రి పదవులిచ్చి ఉద్యమకారులను ఒక్కొక్కరిని బయటకు పంపిన కెసిఆర్, కేటీఆర్ ఉద్యమ ద్రోహులు అని వ్యాఖ్యానించడం దొంగే దొంగ దొంగ దొంగ అన్నట్లుందని ఏద్దేవా చేశారు. కేటీఆర్ గారికి ఎన్నికలు రాగానే తెలంగాణా సెంటిమెంట్ గుర్తొస్తుందని అంతకుముందు అదే పార్టీలతో ఎన్నికల్లో పొత్తుపెట్టుకొని అధికారం పంచుకున్నది నిజం కాదా అని ప్రశ్నించారు. అలాంటప్పుడు బీజేపీని విమర్శించే స్థాయి బీఆర్ఎస్ కు లేదన్నారు. ఉద్యమ సమయంలో రాజీనామా చేయలేక కిషన్ రెడ్డి పారిపోయారని మాట్లాడడం విడ్డురంగా ఉందని అసమయంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో బీజేపీ కేంద్ర నాయకత్వాన్ని పార్లమెంటరీ పార్టీ ఒప్పించి తెలంగాణా ఏర్పాటుకు పెద్దన్న పాత్ర పోషించిన విషయం మరచిపోకూడదని బీజేపీ మద్దతుతోనే తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందన్న విషయం గుర్తేరగాలి అన్నారు. తెలంగాణా ప్రజలకు ఆత్మగౌరవం ఎక్కువన్న మంత్రి తెలంగాణా బిల్లు పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన రోజు బిల్లుకు మద్దతుగా ఓటేయకుండా గైర్హాజరు అయినా తెలంగాణా ద్రోహి కెసిఆర్ కి వ్యతిరేకంగా ఓటేసి తమ ఆత్మ గౌరవాన్ని చాటుకొనున్నారని హితవు పలికారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాల గురించి మాట్లాడిన కేటీఆర్ ఇటీవల టీవీ డిబేట్లలో బిఆరెస్ నాయకులు పాల్గొనకూడదని ఎందుకు ఆదేశాలు జారీ చేశారో సమాధానం చెప్పాలన్నారు.2014,2018 ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరచిన హామీల్లో ఎన్ని నెరవేర్చారో మీరు చర్చకు సిద్ధమా మేము మా ఎన్నికల మేనిఫెస్టోతో చర్చకు సిద్ధం అని సవాల్ విసిరారు. ఏపీ మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి తెలంగాణా వ్యతిరేఖి అని తెలిసి కూడా బీజేపీలో చేర్చుకున్నారని మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. టీఆరెస్ కా స్తా బిఆరెస్ గా మారిన తరువాత ఆంధ్రప్రదేశ్ లో ఆపార్టీకి అధ్యక్షుడిని



నియమించి అక్కడ రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు మరి వారంతా తెలంగాణా వాదులేనా అని ప్రశ్నించారు. బిఆరెస్ అంటే ఒక కుటుంబ పార్టీ అని అందుకే బిఆరెస్ పార్టీలో అధ్యక్షులు, కార్యనిర్వాహక అధ్యక్షులు, ముఖ్యమంత్రి, మంత్రులు ఒకే కుటుంబానికి చెందినవారే ఉంటారని కానీ బీజేపీ పార్టీ ఆలా కాదని బీజేపీ అంటే ప్రజల పార్టీ అని కష్టపడి పనిచేస్తే ప్రతి కార్యకర్తకు ఎంతటి పదవి అయినా దక్కుతుందని అన్నారు.ఎంఐఎం పార్టీకి తలొగ్గి తెలంగాణా విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం చేతగాని మీరు తెలంగాణా ఆత్మగౌరవం గురించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు బెజ్జరపు లవన్, జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు బండారి లక్ష్మణ్, ఆకుల శ్రీనివాస్, పల్లెర్ల సురేందర్, తిరుమందాసు సత్యనారాయణ, రాప్డేని బాబు, గాజు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు

# ఏపీలో ముందస్తు ఎన్నికలు

**జయభేరి, విజయవాడ, సెప్టెంబర్ 13**

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ విషయంలో సీఎం జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారని వైఎస్ఆర్‌సీపీ వర్గాలు భావిస్తున్నాయి.సీఎం జగన్ ఏ క్షణమైనా ఢిల్లీ వెళ్లే అవకశం ఉంది. ప్రధాని మోదీతో పాటు హోంమంత్రి అమిత్ షాలతోనూ సమావేశం అవుతారని చెబుతున్నారు. ఆభేటీలో ముందస్తు ఎన్నికల అంశాన్ని చెప్పి..అసెంబ్లీ రద్దు అంశం, తదుపరి ఎన్నికల నిర్వహణ అంశంపై స్పష్టత తీసుకోవాలని అనుకుంటున్నట్లుగా చెబుతున్నారు. జమిలీ ఎన్నికలు అంటూ వస్తే డిసెంబర్ లో ఎన్నికలు జరుగుతాయని ఎక్కువ మంది భావిస్తున్నారు. సీఎం జగన్ కూడా ఈ దిశగానే కసరత్తు చేసుకుంటున్నారని అంటున్నారు. ఏపీ ప్రభుత్వానికి ఆర్థిక సమస్యలు చుట్టుముడుతున్నాయి. ఆర్బీఐ దగ్గర ఐదున్నర నెలలు కూడా పూర్తి కాకుండానే నలభైవేల కోట్లకుపైగా అప్పు తెచ్చుకున్నారు. అప్పులు దొరకడం కూడా కష్టమన్న వాదన వినిపిస్తోంది. వచ్చే ఏడాది మార్చి వరకూ ఇలా నెట్టుకు రావడం కష్టమవుతుందని.. ఇప్పుడే ఎన్నికలకు వెళ్తే.. చాలా సమస్యలు పరిష్కారమవుతాయని అంచనా వేస్తున్నారు. అయితే ముందస్తుకు వెళ్లాలంటే.. కేంద్రం సానుకూలత తప్పనిసరి. ఇప్పటికే ఐదు రాష్ట్రాల ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రక్రియకు ఈసీ సన్నాహాలు చేస్తోంది. కానీ ఎలా చూసినా ఏపీకి సంబంధఇంచిన ప్రక్రియను అధికారికంగా ప్రారంభించలేరు. అసెంబ్లీ రద్దు అయిన తర్వాతనే ప్రారంభిస్తారు.



## పురందరేశ్వరి తీరుపై అసంతృప్తి

**జయభేరి, విజయవాడ, సెప్టెంబర్ 13**

ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరిపై మొదటి నుంచి పార్టీలో ఉన్న బీజేపీ నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లుగా కనిపిస్తోంది. పార్టీ తరపున ఒక్కరూ మాట్లాడటం లేదు. సోము వీర్రాజు దగ్గర్నుంచి కొత్తగా చేరిన కిరణ్ కుమార్ రెడ్డి వరకూ చాలా మంది కీలక నేతలు ఉన్నా.. అందరూ సైలెంట్ గా ఉంటున్నారు. పార్టీ కార్యక్రమాల్లో చొరవ తీసుకోవడం లేదు. పూర్తి స్థాయిలో వారు సైలెంట్ గా ఉండటంతో.. బీజేపీ క్యాడర్ గందరగోళంలో పడిపోయింది. ఏపీ బీజేపీ అధ్యక్షునిగా ఉన్న సోము వీర్రాజును హఠాత్తుగా తొలగించి పురందేశ్వరిని అధ్యక్షురాలిగా నియమించారు. పురందేశ్వరి జాతీయ రాజకీయాల్లోనే ఎక్కువగా ఉన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో పరిమితంగానే ఉన్నారు. ఆమెను రాష్ట్ర అధ్యక్షురాలిగా చేస్తారని ఎవరూ అనుకోలేదు. హైకమాండ్ ఏం సమీకరణాలు చూసిందో కానీ ఆమెకు బాధ్యతలు అప్పగించారు. కార్యవర్గాన్ని నియమించే వరకూ కాస్త యాక్టివ్ గానే ఉన్న పార్టీ ఆ తర్వాత ఒక్క సారిగా సైలెంట్ అయిపోయింది. చాలా మంది సీనియర్ నేతలు.. పార్టీ కోసం తమ వాయిస్ ను మీడియాలో వినిపించేవారు కామ్ అయిపోయారు. పురందేశ్వరి ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారన్న అసంతృప్తి వారిలో ఉందని చెబుతున్నారు. ఏపీ రాజకీయాల్లో యాక్టివ్ గా ఉండే జీవీఎల్ నరసింహారావు కూడా ఇటీవలి కాలంలో నోరు మెదపడం లేదు. . ఆయన కూడా పురందేశ్వరి తీరుపై సంతృప్తిగా లేరని బీజేపీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. జనసేన పార్టీ బీజేపీతో అధికారిక పొత్తులో ఉంది. ఇటీవల పరిస్థితులు కాస్త మెరుగుపడినట్లుగా కనిపించాయి. బీజేపీ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పవన్ కూడా మిత్రుడేనని కలిసి మాట్లాడతామని ప్రకటించారు. తర్వాత జనసేన పార్టీ.. బీజేపీ నిర్వహించిన ధర్నాల్లో పాల్గొన్నారు. ఇక జనసేన, బీజేపీ కలిసి ఉద్యమాలు చేస్తాయనుకున్నారు. కానీ హఠాత్తుగా చంద్రబాబు అరెస్ట్ తర్వాత పరిణామాలు మారిపోయాయి. చంద్రబాబు అరెస్టును బీజేపీ వ్యతిరేకించింది. జనసేన ఇంకా తీవ్రంగా స్పందించింది. అయితే అదే రోజు పవన్ కల్యాణ్ ఏపీలోకి రాకుండా పోలీసులు అడ్డుకోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కానీ బీజేపీ వైపు నుంచి పవన్ కు ఎలాంటి మద్దతు రాలేదు. తర్వాతి రోజు .. పవన్ ఏపీకి రావాలంటే పాస్ పోర్టు అక్కర్లేదని ఓ వాక్యంతో పురందేశ్వరి సపోర్ట్ చేశారు. చంద్రబాబు అరెస్ట్ అయినప్పుడు వెంటనే స్పందించి.. పవన్ ను అరెస్ట్ చేస్తే పది గంటల తర్వతా స్పందించడం మద్దతు పలకడంలాగా లేదని.. జనసేన వర్గీయులు కూడా సోషల్ మీడియాలో బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీతో బీజేపీ పొత్తు పెట్టుకుంటుందా లేదా అన్నది చర్చనీయాంశం ఉంది. ఈ అంశంపై ఢిల్లీలో చర్చలు జరుగుతున్నాయి. కానీ క్లారిటీ లేదు. చంద్రబాబు అరెస్టుపై పురందేశ్వరి మాత్రం ఖండించారు ఇంకెవరూ మాట్లాడలేదు. దీని ద్వారా సంప్రదాయ బీజేపీ నేతలకు.. అరెస్టు విషయంలో చంద్రబాబుకు మద్దతిచ్చేందుకు సిద్ధంగా లేరన్న వాదన వినిపిస్తోంది. అంతిమంగా ఈ వ్యవహారం ఏపీ బీజేపీలో తీవ్ర చర్చకు కారణం అవుతోంది. ఇప్పటికే హైకమాండ్‌కు కొంత మంది నేతలు తమ అసంతృప్తివి వ్యక్తం చేశారని చెబుతున్నారు.

## ప్రారంభించిన జైల్లోనే.. ఖైదీ

**జయభేరి, రాజమండ్రి, సెప్టెంబర్ 13**

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు మూడో రోజు జైలులో ఉన్నారు. స్కిల్ డెవలెప్‌మెంట్ స్కాం కేసులో చంద్రబాబుకు ఈ నెల 22 వరకూ జ్యుడిషియల్ కస్టడీకి న్యాయస్థానం ఆదేశించిన సంగతి తెలిసిందే. ఆయనకు రాజమండ్రి సెంట్రల్ జైలులో ఖైదీ నెంబరు 7691 కేటాయించారు. అయితే ఇంటి నుంచే భోజనం, మందులు వస్తుండటంతో ఇప్పుడిప్పుడే ఆయన జైలు జీవితానికి అలవాటుపడుతున్నారని ఆయనను కలిసిన వారు చెబుతున్నారు.

మానసికంగా... ఇప్పటి వరకూ చంద్రబాబును ఆయన కుటుంబ సభ్యులు మాత్రమే కలిశారు. భార్య భువనేశ్వరి, కుమారుడు నారా లోకేష్, కోడలు బ్రాహ్మణి ఆయనతో ములాఖత్ అయి ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు.

అయితే ఆయన ఆరోగ్యంగానే ఉన్నా, చంద్రబాబుకు అందుతున్న సౌకర్యాల పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన కొంత వ్యాయామం చేస్తూ శారీరకంగా ధృఢంగా ఉన్నప్పటికీ మానసికంగా కొంత కుంగిపోయినట్లు కనపిస్తుందని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. అయితే ఇందులో ఆసక్తికరమైన విషయం ఏంటంటే చంద్రబాబు ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న స్నేహ బ్లాక్ లోని ప్రత్యేక గదిలో ఉంటున్నారు. ఆయనకు ఆ బ్లాక్ లో ఆ గదిని కేటాయించారు. అయితే రాజమండ్రి జైలులో ఈ బ్లాక్ ను చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ప్రారంభించారని అధికారులు చెబుతున్నారు.

2014 నుంచి 2019 వరకూ ఆయన సీఎంగా ఉన్న సమయంలో ఈ స్నేహ బ్లాక్ ను జైలులో నిర్మించారు. అప్పట్లో దానిని ప్రారంభించిన చంద్రబాబు ఇప్పుడు అదే బ్లాక్ లో ఖైదీగా ఉండటం కర్మ ఫలితమేనంటున్నారు. తాను ప్రారంభించిన బ్లాక్ లోనే తాను ఖైదీగా ఉంటానని చంద్రబాబు బహుశ ఊహించి ఉండకపోవచ్చు. దీనిపై సోషల్ మీడియాలో పెద్దయెత్తున చర్చ జరుగుతుంది.






# తంతిరం 22న విడుదల

కొంత కాలంలో చిన్న సినిమా పెద్ద సినిమా అని లేకుండా కంటెంట్ ఉంటే చాలు కలకలం సృష్టిస్తున్నాయి ఈ క్రమంలోనే రూపొందించిన సినిమానే తంతిరం. తాజాగా ఈ సినిమానీ ట్రైలర్ విడుదలైంది. దీనికి అద్భుతమైన స్పందన వస్తోంది. ఈ తంతిరం హర్రర్ అంశాలతో కూడిన కుటుంబ కథ చిత్రంగా, భార్య భర్తల మధ్య ఒక ఆత్మ ప్రవేశిస్తే వారి దాంపత్య జీవితం ఎలా అనేది ఒక అందమైన ప్రేమకథతో తెరకెక్కిన సైకలాజికల్ థ్రిల్లర్ ఇది. ఆద్యంతం ఉత్కంఠ రేకెత్తిస్తూ రక్తి కట్టిస్తుంది. థ్రిల్లింగ్ కాన్సెప్టుతో నవతరం నటీనటులతో తీసిన సినిమా కంటెంట్ మాత్రమే నమ్మిన ప్రొడ్యూసర్ సినిమా కోసం ఎక్కడ కాంప్రమైజ్ అవ్వకుండా సినిమా బండి బ్యానర్ పైన ఈ ఈ సినిమా నీ తెరకెక్కించారు ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ ఈ సినిమా కోసం చలా కష్ట పడ్డాను థియేటర్లో మీరు త్రిల్ అవుతారు ఈ సందర్భంగా ప్రియాంక శర్మ మాట్లాడుతూ నా లైఫ్ లో చలా పెద్ద మూవీ అవుతుంది మిమ్మలి అందరినీ ఈ సినిమా భయపెడుతుంది. ఈ సందర్భంగా శ్రీకాంత్ గుర్రం మాట్లాడుతూ సినిమా చలా తక్కువ రోజుల్లో చలా బాగా తీశాము ఈ సినిమా ప్రతి ఒక్కరికీ గుర్తుండిపోతుంది. ఇది పక్క ప్రతి ఒక్కరు థియేటర్లో చూడండి ఈ సందర్భంగా పొడ్యుసర్ శ్రీకాంత్ కంద్రగుల మాట్లాడుతూ సినిమా కోసం ఎక్కడా బడ్జెట్ తగ్గకుండా చేశాము హీరో శ్రీకాంత్ పేరు అందరికి వినిపించే పేరు అవుతుంది. నేను చలా మూవీ ఓవర్సీస్ రిలీజ్ చేశాను. ఈ మూవీ పాన్ ఇండియా మూవీ. ఈ నెల 22న థియేటర్ లోకి వస్తుంది చూసి హిట్ చేస్తారు అని అనుకుంటున్న. అని మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు. నటీనటులు: శ్రీకాంత్ గుర్రం, ప్రియాంక శర్మ ,అవినాష్ వెలందరు, శ్రీనివాసమూర్తి



# అరుదైన గౌరవం అందుకున్న 'థాంక్యూ ఫర్ కమింగ్'

ధమ్ లగా కే హైషా మూవీ తో ఎంట్రీ ఇచ్చింది భూమి పెడ్నేకర్. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయం సొంతం చేసుకుంది. ఇక చాలా గ్యాప్ తీసుకుని భూమి నటిస్తున్న తాజా చిత్రం థాంక్యూ ఫర్ కమింగ్. రైజ్, రెబల్, రిపీట్ అనేది ఉపశీర్షిక. మహిళల కోణం నుంచి సెక్స్‌వల్ రిలేషన్‌షిప్స్ ఎలా ఉంటాయి అనే ఆసక్తికరమైన కాన్సెప్ట్‌తో ఈ సినిమా రానుంది. ఇక ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్‌తో పాటు టీజర్, ట్రైలర్, ఫస్ట్ సింగిల్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ఇదిలా ఉంటే తాజాగా ఈ చిత్రం అరుదైన గౌరవం దక్కించుకుంది. సెప్టెంబర్ 8వ తేదీ నుంచి 17వ తేదీ వరకూ కెనడాలో టొరంటో ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ జరుగనుంది. అయితే ఈ ఫిల్మ్ ఫెస్టివల్‌లో థాంక్యూ ఫర్ కమింగ్ సినిమాను ప్రదర్శించనున్నారు. ఇందులో విశేషం ఏముంది అంటారా.. ఈ సంవత్సరం టొరంటో ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు ఎంపికైన ఏకైక భారతీయ సినిమాగా థాంక్యూ ఫర్ కమింగ్ రికార్డు సృష్టించింది. కాగా విడుదలకు ముందే ఈ సినిమా అరుదైన ఘనతను సాధించింది.



# అలియా అవకాశాలన్నీ జాన్వీకే!

శ్రీదేవి దారిలోనే ఆమె కూతురు జాన్వీకపూర్ కూడా ఇంట గెలిచి రచ్చ గెలిచే పనిలో ఉన్నారు. కాకపోతే ఇక్కడ రివర్స్. శ్రీదేవి ఇల్లు దక్షిణాది. ఇక్కడ గెలిచి, తర్వాత బాలీవుడ్‌లో సూపర్‌స్టార్‌గా జెండా పాతారామె. ఇప్పుడు జాన్వీ కపూర్ ఇల్లు ఉత్తరాది. అక్కడ ధడక్, గుంజన్ సక్సేనా సినిమాలతో సక్సెస్‌ఫుల్ హీరోయిన్‌గా నిలదొక్కుకొని, రచ్చ గెలవటానికి టాలీవుడ్‌పై కన్నేశారీమె. ఆమె తారక్‌తో 'దేవర'లో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా నిర్మాణంలో ఉండగానే తెలుగు డైరెక్టర్ల తాకిడి జాన్వీకి ఎక్కువైపోయిందట. అయితే ఆమె సినిమాల విషయంలో ఫైనల్ నిర్ణయం తండ్రి బోనీ కపూర్‌దే అని టాలీవుడ్ టాక్. నిజానికి 'ఆర్‌ఆర్‌ఆర్' తర్వాత అలియాభట్ తెలుగులో ఎక్కువ సినిమాలు చేస్తారని అనుకున్నారు. ఆమెకు అవకాశాలు కూడా అలాగే వచ్చాయి. కానీ ఇప్పుడు ఆ అవకాశాలన్నీ జాన్వీ తన్నుకుపోతున్నట్టు ఫిలిం వర్గాల టాక్. చూస్తూ వుంటే టాలీవుడ్‌లో తన తల్లి శ్రీదేవి లెగసీని జాన్వీ కంటిన్యూ చేసేలావున్నారనేది పలువురి అభిప్రాయం.



# "అతిథి" వెబ్ సిరీస్ ప్రీ రిలీజ్ ఈవెంట్

వేణు తొట్టెంపూడి, అవంతిక మిశ్రా లీడ్ రోల్ లో నటించిన వెబ్ సిరీస్ "అతిథి". ఈ వెబ్ సిరీస్ ను రాండమ్ ఫ్రేమ్స్ ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్ పై దర్శకుడు భరత్ వైజీ రూపొందించారు. ప్రముఖ దర్శకుడు ప్రవీణ్ సత్తారు షో రన్నర్ గా వ్యవహరించారు. డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో ఈ నెల 19 నుంచి "అతిథి" వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. తాజాగా ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాక్టర్ రవివర్మ మాట్లాడుతూ డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో 9 అవర్స్, పరంపర, సేవ్ ది టైగర్స్ లాంటి ఎన్నో సక్సెస్ ఫుల్ వెబ్ సిరీస్ లు వస్తున్నాయి. చాలా వాటిలో నేను పార్ట్ అవుతున్నందుకు డిస్నీ ప్లస్ హాట్ స్టార్ అంటే నాకు తెలియని అనుబంధం ఏర్పడింది. అతిథి గత వెబ్ సిరీస్ లు అన్నింటికంటే పెద్ద హిట్ అవుతుంది. వేణు గారు నవ్విస్తారని ఎక్స్ పెక్ట్ చేయకండి. భయపడతారు, మనల్ని భయపెడతారు. ఇంట్లో ఫ్యామిలీ అంతా అతిథి చూడండి. అన్నారు. యాక్టర్ వెంకీ కాకుమాను మాట్లాడుతూ అతిథిలో 6 ఎపిసోడ్స్ ఉంటాయి. అన్ని ఎపిసోడ్స్ థ్రిల్లింగ్ ఉంటాయి. ఈ వెబ్ సిరీస్ ను కంప్లీట్ గా ఎంజాయ్ చేస్తారు. వేణు గారు, అవంతిక, సియా అందరూ సూపర్బ్ గా పర్ ఫార్మ్ చేశారు. అన్నారు. దర్శకుడు వైజీ భరత్ మాట్లాడుతూ ఒక చిన్న పాయింట్ తో చిన్న ప్రాజెక్ట్ గా చేయాలనుకున్నాను. అయితే క్రమంగా నేను అనుకున్న దానికంటే చాలా ఎక్కువ బడ్జెట్ వెబ్ సిరీస్ అయ్యింది. ప్రవీణ్ సత్తారు గారిని ఒక సినిమా స్క్రిప్ట్ రైటింగ్ కోసం కలిసినప్పుడు ఈ పాయింట్ చెప్పాను. ఆయనకు నచ్చి ప్రాజెక్ట్ మొదలైంది. అలాగే డిస్నీ హాట్ స్టార్ లో నా ఫ్రెండ్ సపోర్ట్ చేశాడు. అనురాధ గారికి సబ్జెక్ట్ నచ్చి వెబ్ సిరీస్ టేకప్ చేశారు. నేను అతిథి కథ చెప్పింది ఫస్ట్ వేణుగారికే. ఆయన ఒక కొత్త యాక్టర్ లా ఈ వెబ్ సిరీస్ చేశాడు. అతిథిలో హారర్, థ్రిల్లర్ అంశాలుంటాయి. ప్రతి ఏపిసోడ్ ట్విస్టులతో సాగుతుంది. ఫ్యామిలీ అంతా చూసే వెబ్ సిరీస్ ఇది. అన్నారు.

హీరోయిన్ సియా గౌతమ్ మాట్లాడుతూ అతిథితో ఫస్ట్ టైమ్ డిస్నీ ప్లస్ హాట్ స్టార్ తో కలిసి పనిచేస్తున్నా. భయపెడుతూ థ్రిల్ అందించే వెబ్ సిరీస్ ఇది. వేణు గారితో నాకు ఎక్కువగా సీన్స్ ఉంటాయి. అవంతిక మిశ్రా మాయ క్యారెక్టర్ లో మిమ్మల్ని భయపెడుతుంది. అతిథి ఒక్క సీజన్ తో ఆగదు చాలా సీజన్స్ గా వస్తుందని ఎక్స్ పెక్ట్ చేస్తున్నాను. అని చెప్పింది. మ్యూజిక్ డైరెక్టర్ కపిల్ మాట్లాడుతూ నా ఫేవరేట్ హారర్ మూవీ ఆర్జీవీ దెయ్యం. ఆ సినిమా బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఇన్ స్పైర్ చేస్తుంది. అతిథికి బ్యాక్ గ్రౌండ్ స్కోర్ చేసేందుకునెలా 15 రోజులు పట్టింది. యూనిక్ వెబ్ సిరీస్ ఇది. చూసి ఎంజాయ్ చేయండి. అన్నారు. హీరోయిన్ అవంతిక మిశ్రా మాట్లాడుతూ... తెలుగులో హారర్ కంటెంట్ తక్కువగా వస్తుంటుంది. ఆ లోటును అతిథి తీరుస్తుందని చెప్పగలను. ఈ వెబ్ సిరీస్ లో కథ, స్క్రీన్ ప్లే, ప్రొడక్షన్ వ్యాల్యూస్, ఆర్టిస్టుల పర్ ఫార్మెన్స్ అన్నీ బాగుంటాయి. సరైన టీమ్ అతిథికి కుదిరింది. ఈ వెబ్ సిరీస్ లో మాయగా మీ ముందుకు వస్తున్నా. వేణు గారితో కలిసి నటించడం హ్యాపీగా ఉంది. ఆయన ఎంతో సపోర్ట్ చేశారు. సియా మంచి కోస్టార్. డైరెక్టర్ వైజీ భరత్ మా దగ్గర పర్ ఫార్మెన్స్ చేయించేప్పుడు కాంప్రమైజ్ కాలేదు. హారర్ థ్రిల్లర్స్ ఇష్టపడేవారికి పర్ ఫెక్ట్ వెబ్ సిరీస్ అతిథి. డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో చూడండి. అని చెప్పింది. హీరో వేణు తొట్టెంపూడి మాట్లాడుతూ... అతిథి వెబ్ సిరీస్ ఇంత బాగా వచ్చిందంటే ఆ క్రెడిట్ డైరెక్టర్ భరత్ కు ఇస్తాను. అతను చెప్పిందాంట్లో మేము 70 పర్సెంట్ చేశాం అంతే. ఇది ఒక టీమ్ వర్క్ అనుకోవాలి. ఫ్యామిలీలా అయ్యాం. భూమ్మీద మనమంతా అతిథులమే. కొద్ది కాలం ఉండి వెళ్లిపోతాం. మీ ఇంట్లోకి ఈ నెల 19న అతిథులుగా రాబోతున్నాం. మనస్ఫూర్తిగా మీరు ఆహ్వానిస్తారని కోరుకుంటున్నాం. ప్రవీణ్ సత్తారు గారికి థ్యాంక్స్ చెబుతున్నా. మమ్మల్ని ఇంతమంచి ప్రాజెక్ట్ లో పార్ట్ చేసినందుకు డిస్నీ ప్లస్ హాట్ స్టార్ కు థ్యాంక్స్ చెబుతున్నా. స్ట్రాంగ్ టెక్నికల్ టీమ్ ఈ సినిమాకు పనిచేసింది. ఒక సినిమా కన్నా ప్రొడక్షన్ వ్యాల్యూస్ బాగుంటాయి. డైరెక్టర్ భరత్ ప్రతి చిన్న చిన్న డీటెయిల్స్ లో కూడా జాగ్రత్తలు తీసుకున్నాడు. అందుకే అతిథి ఇంత బాగా స్క్రీన్ మీదకు వచ్చింది. అవంతిక మాయ క్యారెక్టర్ లా మారిపోయిందని చెప్పాలి. సియాతో నాకు ఎక్కువ సీన్స్ ఉన్నాయి. ఆ సీన్స్ బాగా చేశాం. ఒక సినిమా రన్నింగ్ టైమ్ లో అతిథి వెబ్ సిరీస్ ఉంటుంది. స్టార్టయితే కంటిన్యూగా చూస్తారు. అంత గ్రిప్పింగ్ గా ఉంటుంది. ఒక్క ఎపిసోడ్ మిస్సయినా ట్విస్ట్ మిస్సవుతారు. అని చెప్పారు.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com